# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్...

**- 25 లక్షల విలువ గల 286.570 గ్రాములు (28.6 తులాలు) బంగారు ఆభరణాలు స్వాదీనం...**
**- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి...**
**- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుండి 25 లక్షల రూపాయల విలువగల 286.570 గ్రాములు (28.6 తులాల) బంగారు ఆభరణాలను స్వాధీన పరచుకున్నారు వేసవి కాలం దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీస్ శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాల నియంత్రణకు జిల్లా పోలీసులు సహకరించాలని అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మల్యాల మండలం రాజారాం గ్రామానికి చెందిన బక్క శెట్టి కొమరయ్య (63) ఏ రేగుల అజయ్ కుమార్ తండ్రి కొమరయ్య అనే వ్యక్తి మంచిర్యాల టౌన్ తిలక్ నగర్ లో నివాసం ఉంటున్న ఇట్టి వ్యక్తి దొంగతనాలు చేయడమే వృత్తిగా ఎంచుకున్నాడు ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పని చేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్ట మొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చాడు మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసు వారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు 2018–2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాలు చేయడం జరిగింది జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 9 4 2025 న జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ చౌరస్తా ఏరియాలో సాయంత్రం 6 గంటల సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షంలో విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల తాళాలు గొల్లంలు పగల.గొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడు జిల్లాలో నేరస్థుడు తేదీ 28 3 2025 న జగిత్యాల అరవిందనగర్ వద్ద తేదీ 16 3 2024 న జగిత్యాల హనుమాన్ వాడ వద్ద తేదీ 18 1 2025 న జగిత్యాల పురాణిపేట వద్ద తేదీ 16 2 2025 న జగిత్యాల గణేష్ నగర్ వద్ద తేదీ 23 2–2025 న జగిత్యాల పద్మనగర్ వద్ద తేదీ 7 3–2025 న జగిత్యాల గోవిందుపల్లి వద్ద తేదీ 18 3 2025 న జగిత్యాల కృష్ణనగర్ లో ఇలా పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు నగదు ఎత్తుకెళ్లినాడు పైన తెలిపిన అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం – 286.570 గ్రాములు (28.6 తులాలు) విలువ అందాద 25 లక్షల రూపాయల వరకు ఉంటుందని ఇట్టి దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ గీత సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్ కానిస్టేబుల్ లు విశాల్ జీవన్ మల్లేష్ గంగాధర్ సంతోష్ రాజిరెడ్డి లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రివార్డు అందజేసి అభినందించారు.

**వేసవిలో జరిగే దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు:** ఇంట్లో బంగారు నగలు నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో కారులలో పెట్టడం చేయరాదన్నారు బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతోపాటే తీసుకెళ్లాలని గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.

# ట్వీన్నింగ్ అఫ్ స్కూల్...



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కోరుట్ల మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాలలు ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ లో భాగంగా మండలంలోని వివిధ కాంప్లెక్స్ పాఠశాలలు కోరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోహనరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరుట్ల లను సందర్శించారు ఈ సందర్శనలో విద్యార్థుల మధ్య పరస్పర అవగాహన సోదర భావం ఉన్నత పాఠశాలలో వనరులు ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ల్యాబ్ డిజిటల్ లైబ్రరీ మొదలగు వాటిని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం తోపాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి ఆనందరావు నల్ల భూమయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు బి సుమలత యుపిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగుల నరహరి ఫార్జానాబేగం పోగుల అంజయ్య ఉదయరూప వాజీద్ అజం సి ఆర్ పి లు పి గంగాధర్ ఏ దేవేందర్ ఏ జ్యోతి ఐ మన్విత లు పాల్గొన్నారు

# గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం...

**- కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి...**
**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి...**
**- భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి గావ్ బచావో బస్తీ చలో అనే కార్యక్రమాన్ని కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో చేపట్టారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసి మాట్లాడటం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను కలిసి వారి అనుభవాలను తెలుసుకొని అలాగే పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో ఎదుగుదలను వివరించడం జరిగింది గ్రామ కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని దానికి పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజేష్ కమలాకర్ మహేష్ నాయకులు శివ వెంకటేష్ విష్ణు శ్రీహరి శ్రీకర్ బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మేట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు మెట్ పల్లి మండలం రామలచక్కపేట్ ఆత్మనగర్ ఆత్మకూర్ మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో మేట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మేట్ పల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయి రెడ్డి తహసీల్దార్ శ్రీనివాస్ ఏఓ దీపిక మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెట్ల చిట్టపూర్ ప్యాక్స్ చైర్మన్ నవీన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు...



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తేదీ 10 4 2025 గురువారం నుండి తేదీ 12 నాలుగు 2025 శనివారం వరకు జయంతి ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు వద్దండి శ్రీకాంత్ శ్రీధర్ శ్యాంసుందర్ ల వైదిక నిర్వాహణలో నిర్వహించారు అనంతరం 8 గంటల 45 నిమిషాలకు ధ్వజారోహణం 10 గంటల 45 నిమిషాలకు యజ్ఞం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ మాజీ చైర్మన్ గుంటుక జ్ఞానేశ్వర్ మాజీ సభ్యులు గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జీవనజ్యోతి బీమా పథకం...

**- ప్రధానమంత్రి సురక్ష ప్రమాద భీమా పథకం...**
**- జీవనజ్యోతి బీమా పథకాలను మున్సిపల్ కార్మికులకు సద్వినియోగం చేసుకోవాలి...**
**- మున్సిపల్ కమిషనర్ టి మోహన్**



మేట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ప్రధానమంత్రి సురక్ష ప్రమాద బీమా పథకాన్ని మున్సిపల్ కార్మికులకు చేయించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు ఉన్నవారు సంవత్సరానికి 436 రూపాయలు అండ్ 20 రూపాయల ప్రమాద బీమా చేయించుకున్నచో రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చునని ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవచ్చని మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు ప్రతి నెలకు ఒక సారి పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ శ్రీకాంత్ ముజీబ్ సి ఎస్ పి బి గంగాజల నిజాం అశోక్ వీ నరేష్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఏర్పాటు...



మేట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): మెట్పల్లి పట్టణ మహాలక్ష్మి దేవాలయం వద్ద గల ఫంక్షన్ హాల్లో గురువారం ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో నూతన కార్యవర్గానికి సంబంధించిన ఎలక్షన్ అధికారిగా తరి రాజశేఖర్ అధ్యక్షతన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు ఇట్టి ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా మీర్జా అజీజుల్లా బేగ్ (తోఫిక్) ఉపాధ్యక్షులుగా సంగతి రవి కార్యదర్శిగా ఎండి వాజిద్ సహాయ కార్యదర్శిగా నేరెళ్ల నరేష్ కోశాధికారిగా సయ్యద్ సలహాదారులుగా కాదాసు శ్రీనివాస్ ఎండి కాసిం కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని సంఘ అభివృద్ధి దిశగా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

# వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి...

**- ఈనెల 13న హైదరాబాదులో ధర్నా విజయవంతం చేయాలి...**
**- మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషాలి**



మెట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు గురువారం ఆయన మెట్ పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు అనుబంధ సంఘ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు ఈ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వచ్చిందన్నారు పేదలకు చెందాల్సిన భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్యమని ఆరోపించారు దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొకేందుకు ఈ చట్టాలను సవరణలు చేయాలని చూస్తున్నదని దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు కాగా అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈసమావేశంలో మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్ షేక్ షాహిద్ హుస్సేన్ సయ్యద్ సిరాజుద్దీన్ మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వాటర్ సప్లై విభాగంలో అక్రమ ఉద్యోగుల నియామకం...



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): జగిత్యాల మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో వాటర్ సప్లై విభాగంలో హై లెవెల్ లో లెవెల్ కింద 26 మంది 25 మంది నియామకం కింద ఆరు మూడు 2024 నా ఎజెండాలో పొందుపరిచి సాధారణ సమావేశంలో తీర్మానం తీసుకోవడం జరిగింది మార్చినాటికి వాటర్ సప్లై లో హై లెవెల్ లో 24 మంది లో లెవెల్ లో 23 మంది మాత్రమే పని చేస్తున్నారు అంటే మనకు ఉండాల్సిన సిబ్బంది 51 మంది కానీ ఉన్నది మాత్రం 47 మంది ఇంకా నలుగురు సిబ్బంది అవసరం ఉందని కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా గోపియంగా ఉంచిన అధికారులు ఆగస్టు 24 లో సోహెల్ అనే ఉద్యోగి పని మానివేశాడు అధికారులు తొలగించారో తెలియదు కానీ తిరిగి సెప్టెంబర్ 24న కే అభినయ్ నిబంధనలకు విరుద్ధంగా కౌన్సిల్ అనుమతి లేకుండా కలెక్టర్ అనుమతి లేకుండా మెప్ మా ద్వారా తీసుకోవాల్సింది మెప్మా ద్వారా చేపట్టాల్సిన పద్ధతిలో కాకుండా వాళ్ళ ఇష్టమైన పద్ధతిలో నియామకం చేసుకొని సెప్టెంబర్ 24 మాసంకు జీతాన్ని కూడా చెల్లించడం జరిగింది గతంలో పనిచేసిన కొత్తూరి గంగారం అనే ఉద్యోగి ఎలక్షన్స్ (ఎమ్మెల్యే) సమయంలో అధికార పార్టీ కండువా వేసుకొని ప్రచార సభలో పాల్గొన్నారని అప్పుడు కాంగ్రెస్ పార్టీ కమిషనర్ కు ఫిర్యాదు ఇవ్వడంతో అతని విధుల నుండి తొలగించి తిరిగి నిబంధనలకు విరుద్ధంగా మార్చి 2025 మాసంలో కలెక్టర్ అప్రూవల్ లేకుండా టిఎల్ఎఫ్ వారికి విషయం తెలియజేయకుండా మెప్మా ద్వారా పేపర్ ప్రకటన చేసి చేయాల్సిన ఉద్యోగ నియామకాలను వారే సొంతంగా అధికారులు ప్రతి ఒక్కరి దగ్గర దాదాపు 2 లక్షల రూపాయలు తీసుకొని మళ్ళీ తిరిగి ఇంకా నలుగురిని నియామకం చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ తెలిపారు ఈ మిగతా నలుగురిని కూడా మార్చి నెలలోనే నియామకం చేసి మార్చి నెల జీతాన్ని చెల్లించడం జరిగింది డబ్బులు తీసుకున్న విషయం ఉద్యోగంలో చేరిన వారే సహా ఉద్యోగులతో చెప్పడం వల్ల మా దృష్టికి వచ్చిందని జయశ్రీ తెలిపారు వారికి సంబంధించిన పూర్తి వివరాలు వాటర్ సప్లై హై లెవెల్ ఎండి ఇర్ఫాన్ వాటర్ సప్లై లో లెవెల్ కొత్తూరి గంగారం మాదారపు కమలాకర్ బుర్ర శ్రీకాంత్ పై విషయం పై పూర్తిస్థాయి విచారణ జరిపించి వెంటనే పద్ధతి ప్రకారం మెప్మా ద్వారా పేపర్ ప్రకటన చేసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియామకాలు చేయాలని కోరుతున్నట్లు జయశ్రీ తెలిపారు గతంలో 7 11 2024న సానిటేషన్ విభాగంలో కార్మికుల నియామకం గురించి కలెక్టర్కు దరఖాస్తు ఇవ్వగా దానిపైన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని గతంలో 26 7 2024న సానిటేషన్ విభాగానికి సంబంధించి రెండు ట్రాక్టర్లు ఏపీ 15 ఎక్స్ ఏపీ 15 ఎక్స్ 7477 ట్రాక్టర్లు కనబడుట లేవని ఇంకా ఏమైనా మిస్సింగ్ అయినావా అని విచారణ చేస్తే తెలుస్తుందని అప్పుడు ఇచ్చిన దరఖాస్తులు రాసి ఇవ్వడం జరిగిందని కానీ కలెక్టర్ ఇప్పటివరకు ఎటువంటి విచారణ చేయకపోవడంతో ఇదే అదనగా తీసుకున్న అధికారులు ఇంకా 6 ఆపి ఆటోలు మాయం చేయడం జరిగింది ఇప్పటికైనా వీటన్నింటి పైన పూర్తిస్థాయి విచారణ జరిగినట్లయితే ఇంకా ఎన్నో విషయాలు బయటపడే అవకాశం ఉందని కావున వెంటనే వాటర్ సప్లై లో తీసుకున్న ఉద్యోగుల స్థానంలో పద్ధతి ప్రకారం నియామకం చేయాలని ప్రజలకు జిల్లా పాలనాధికారి పై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు పాలనాధికారి కి కల్పించిన అధికారంతో న్యాయం జరిగేలా చూడాలని ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ తెలిపారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...



మేట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): మెట్పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో మెట్పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇట్టి శిబిరంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అందులో 50 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి లైన్స్ క్లబ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్ కు పంపించడం జరిగిందని అక్కడ ఆపరేషన్ చేసిన అనంతరం తిరిగి మెట్ల చిట్టాపూర్ గ్రామంకు ఉచితంగానే బస్సులో తీసుకువస్తామన్నారు ప్రతి ఒక్కరూ నేత్ర వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొందాలని అదే విధంగా సంవత్సరానికి ఆరుసార్లు నేత్ర వైద్య శిబిరాలు రెండుసార్లు ఉండే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో గాని హాస్టల్లో గాని ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపారులకు అంబ్రెల్లాలు లైన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నామని పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రటరీ గుండా రాకేష్ కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్ జెడ్ సి గడ్డం శంకర్ రెడ్డి చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ వేల్మల శ్రీనివాస్ రావు ఆల్ రౌండర్ గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడులు...

**ఐదుగురి అరెస్ట్ 10 వేల 180 రూపాయల నగదు ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం**



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 10 వేల 180 రూపాయల నగదు ఐదు మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్కు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ సాంఘిక కార్యకలాపాలపై నిగా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు

# ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి...

**చిన్న హనుమాన్ జయంతికి 900 మంది సిబ్బందితో పటిష్ట భద్రత...**

**సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 900 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు బందోబస్తుని 6 సెక్టార్స్ గా విభజించి 3 షిఫ్టుల పద్దతిన విధులు కేటాయించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావులేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు సూచనలు ఇస్తూ భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు ముఖ్యంగా దేవస్థానం మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతవైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్ కోన్స్ స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాటలను పరిశీలించి అదికారులకు పలు సూచనలు చేశారు హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలని హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు జెండాకు అంటించడం జరిగింది రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు రఘు చందర్ రాములు రంగరెడ్డి ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్ సిఐ లు రవి రామ్ నర్సింహారెడ్డి సురేష్ అనిల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు వివిధ జిల్లాలకు చెందిన సిఐలు ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్షా స్వాములకు అరటి పండ్లు గ్లూకోజ్ వాటర్ అందజేత...



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల సంయుక్త ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్ష పరులకి అరటి పండ్లు గ్లూకోస్ వాటర్ అందజేశారు ఇలాంటి సమాజ సేవలో తాము ఎప్పుడూ ముందు ఉండి తమ యొక్క సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శశి రిశ్వంత్ కౌశిక్ రాజేష్ వరుణ్ భీమ్రాజ్ పటేల్ మహీధర్ సుమంత్ సతీష్ ఆదర్శనగర్ కాలనీ ఫౌండర్ బూరుగు రామస్వామి గౌడ్ కాలనీవాసులు ముత్యాల గంగాధర్ పడాల వెంకటేశ్వరరావు తాళ్లపల్లి శ్రీనివాస్ స్కంద కాశీ వినోద్ కుమార్ ఆరేటి రాజేందర్ ఉషాకోల రాములు చిలువేరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బాట సింగారంలోని మామిడి పండ్ల మార్కెట్ని సందర్శించిన గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ మదుసూధన్ రెడ్డి



మామిడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మార్కెట్ చైర్మన్ కమిటీ మధుసూధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏఫ్రిల్ 10 వుదయం ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బాట సింగారంలోని మామిడి పండ్ల మార్కెట్ గురువారం రోజు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మదుసూధన్‌రెడ్డి సందర్శించారు. అక్కడ ఉన్న మామిడి పండ్ల ను అమ్మడానికి వచ్చిన రైతులతో ఆయన ముచ్చటించారు.

వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఎవెన్యూ వెంచర్ సెల్లార్ లో అక్రమంగా మట్టి తరలింపు

**మైనింగ్ తెచ్చిన అనుమతులు కంటే భారీగా మట్టి తవ్వకాలు**

**మైనింగ్ అనుమతులు అయిపోయిన మట్టి తవ్వకాలను ఆపని యజమాన్యం**



అనుమతులు లేకున్న మట్టి తరలింపు

ఇబ్రహీంపట్నం, ఏఫ్రిల్ 10 వుదయం ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా పరిధిలోని తుర్కయాంజల్ సమీపంలో ఎవెన్యూ వెంచర్‌లో భారీగా సెల్లార్ కోసం అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారు. తక్కవ మెట్రిక్ టన్నుల మైనింగ్ అనుమతులు తీసుకు వచ్చి భారీగా మట్టి తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతున్నారు. అనుమతుల సమయం గడిచిన ఆపకుండా మట్టిని తరలిస్తున్నారు. వెబిక్స్ లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. మైనింగ్ ,రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి దందాను నిలిపి వేయాలని తుర్కయంజల్ ప్రజలు కోరుతున్నారు.

అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు – మైనింగ్ ఆర్ఐ

డి మార్ట్ కోసం ఎవెన్యూ పేరు మీద మైనింగ్ అనుమతులు తీసుకున్నారు. మైనింగ్ అనుమతులు అయిపోయాయి. మళ్లీ దరఖాస్తు చేసుకున్నారని మైనింగ్ ఆర్ఐ వుదయం పత్రికతో తెలిపారు.

## నిఖిల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)



నారాయణపేట జిల్లా కేంద్రంలోని రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త నిఖిల్ రెడ్డి అకాల మరణం పట్ల ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు ఎంతో కృషి చేశాడని ఆమె గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతం అయ్యారు. అనంతరం తల్లిదండ్రులతోపాటు నిఖిల్ రెడ్డి తమ్ముడు అఖిల్ రెడ్డిలను ఓదార్చారు. ఆమె వెంట నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ తో పాటు తదితరులు ఉన్నారు.

## అధికారులను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి, ఎప్రిల్10 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో గురువారం ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించేందుకు వెళ్లిన తహశీల్దార్ ఇమ్రాన్, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వసంత తదితర అధికారులను కొందరు కావాలనే ఈర్శతో ఇళ్ళు మంజురు కానీ వారు దౌర్జన్యంగా అధికారులు అడ్డుకున్నందుకు వారిపై చట్ట ప్రకారం శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కిరణ్ కుమార్, తహశీల్దార్ (పంచాయతీ స్పెషల్ ఆఫీసర్) ఇమ్రాన్, ఎంపిడిఓ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేసినట్లు ఇందిరమ్మ లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పేర్లు వచ్చిన లబ్ధిదారులకు అధికారులు వచ్చి ముగ్గు పరిచి పనులు ప్రారంభించాలని కోరారు.

## తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల





మధిర ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి)

మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిలుగుమాడు, గ్రామంనందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాప పుట్టడం వలన వాళ్ళ తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ఎంపీడీవో, వెంకటేశ్వర్లు,, డాక్టర్ వీరబాబు ఐసిడిఎస్ సిడిపిఓ, బాల త్రిపుర సుందరి సూపర్వైజర్లు టి సుజాత జ్యోతి కుమా రి అన్నపూర్ణ , సత్యవతి అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి సువార్త, ఆశ వర్కర్లు భారతి లక్ష్మీదేవి వెలుగు సమైక్యసుజాత గద్దల అఖిల నరేంద్ర ఏఎన్ఎం తిరుపతమ్మ శోభ రాణి. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**మరో ఏడాదిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**తాగు నీటి సమస్య పరిష్కారంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**మున్సిపల్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్**







ధర్మపురి,ఏప్రిల్ 10(వుదయం విలేకరి):తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపడతా మని,మరో ఏడాదిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళిక రూపొందిస్తామని,నీటి సమస్య పరిష్కారంలో గత ప్రభుత్వం విఫలం అయిందని, వేసవి లో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పేర్కొన్నారు.గురువారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నూతన వాటర్ ట్యాంకర్లను విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తలపున గోదావరి ఉన్న ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని,కానీ నేను గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్ అధికారులతో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం చర్చించడం జరిగిందని,డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది జరిగేది ధర్మపురికే అని,దాని నిర్వహణకు కొత్త మోటార్ల కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింద ని,మాజీ మంత్రి రత్నాకర్ రావు బోలి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి ధర్మపురి ప్రాంతానికి నీటిని ఇచ్చే ఆలోచన చేసినప్పటికీ గత ప్రభుత్వ పాలకులు మిషన్ భగీరథ పథకం అని దాన్ని పక్కకు పెట్టడం జరిగిందని,ధర్మపురి మున్సిపల్ లో గాని,నియోజక వర్గంలో గానీ త్రాగు నీటికి ఎక్కడ ఇబ్బంది రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,దాని కొరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, నాయకులు సంఘనబట్ల.దినేష్,వేముల.నాగలక్ష్మి రాజేష్ ,చిలుము ల.లక్ష్మణ్,ఎండి. రఫీయోద్దీన్, ఎండి.షబ్బీర్,చిపిరిశెట్టి. రాజేష్, కస్తూరి.శ్రీనివాస్, సింహారాజు. ప్రసాద్,జె.సుముఖ్, గాజు.సాగర్, శ్రీపతి.సత్తెన్న, అసెట్టి.శ్రీనివాస్, స్తంభంకాడీ.గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమ దిక్సూచి కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) ఆశయ సాధనకై పోరాడుదాం

**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడం పాక శ్రీశైలం**



కొత్తగూడ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి ):ప్రజా సాంస్కృతిక కేతనం, విప్లవోద్యమాల దిక్సూచి కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో తన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవం అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు కళా కళా కోసం కాదు కళా ప్రజల కోసం అంటూ ప్రజల నిజజీవితంలో జీవించి ప్రజలలో సాంప్రదాయ సంస్కృతులను ప్రజల నుంచి నేర్చుకుని తిరిగి తన కలల ద్వారా ప్రజలకు బోధించిన గొప్ప విప్లవ సాంస్కృతిక ఉద్యమ కేతనం కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు అని అన్నారు.ప్రజా కళలకు హారతి పడుతూ ప్రజా సాహిత్యాన్ని అవపోసన చేసుకొని అనేక బుర్రకథలను, హరికథలను, పాటలను, యక్షగాన భాగవతాలను రాసినటువంటి వ్యంగ్య రచయిత కానూరు వెంకటేశ్వరరావు. సామ్రాజ్యవాద విష సంస్కృతి నశించాలని ప్రజా సాహిత్యం ప్రజా కళలు వర్ధిల్లాలంటూ దోపిడి పాలకవర్గ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తన కళా ప్రదర్శనలు చేస్తూ వేలమంది విప్లవ కళాకారులను తయారుచేసిన చరిత్ర తనకుందని గోదావరి ప్రతిఘటన పోరాటంలో తన కలం గలాన్ని వినిపిస్తూ ఎంతోమందిని చైతన్యం చేసిన కామ్రేడ్ కానూరి తాతకు జోహార్లు అర్పిస్తూ తన ఆశయ సాధనకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తాళ్లపల్లి ప్రభాకర్, బుచ్చిరాములు, యాదగిరి యుగంధర్, రాజమల్లు, మద్దెల వెంకటేష్, విజయ, మంగన్న, రాము, వెంకన్నలు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)



మహాదేవపూర్ గిరిజన ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లను వాహనాల ద్వారా గ్యాస్ డెలివరీ బాయ్స్ లతో డెలివరీ చేస్తున్నారని గ్యాస్ సిలిండర్ల డెలివరీలో డెలివరీ బాయ్స్ లు అధిక వసులకు పాటుపడుతూ సొమ్ము చేసుకుంటున్నారని మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు డెలివరీ బాయ్స్ కనీసం డ్రెస్ కోడ్ వాడకుండా సర్వీస్ చేయడం మరియు గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ లను ఇంట్లో తీసుకురాకుండా రోడ్లమీదనే ఇచ్చి పోతున్నారని దీనితో వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధిక వసూలు కూడా ఛార్జ్ చేస్తున్నారని ఆరోపించారు మహాదేవపూర్ మండల కేంద్రంతోపాటు పలు ప్రాంతాలలో హొటల్లు టిఫిన్ సెంటర్లకు విక్రయిస్తూ అధిక వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే గ్యాస్ డెలివరీ బాయ్స్ లు నిబంధనలకు విరుద్ధంగా వారి ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు హొటల్లో టిఫిన్ సెంటర్లో అధిక ధరలతో గ్యాస్ సిలిండర్లను విక్రయించడం వల్ల ప్రజలకు సమయానికి గ్యాస్ సిలిండర్లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి డెలివరీ బాయ్స్ సిలిండలను ఇంట్లో దింపి వెళ్లేలా అధిక వసూళ్లకు పాల్పడకుండా అధిక వసుళ్లపై విచారణ చేపట్టి రికవరీ చేయించి అధిక వసూళ్లకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

